ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రానున్న లోక్ సభ ఎన్నికలలో కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడైతే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగంచుకున్నారో అక్కడే , ఇప్పుడూ ఓటు వేయవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది.

2. తెలంగాణ లోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లో మే 2,3 తేదిలలో హోం ఓటింగ్ ప్రారంభమవుతుంది.

3. రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు దశాబ్దంలోనే అతి పెద్ద అబద్ధమని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఆరోపించారు.

4. కొన్ని వర్గాలకు అందుతున్న రిజర్వేషన్లను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏనాడు వ్యతిరేకించలేదని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ స్పష్టం చేశారు.

5. రానున్న రెండు , మూడు రోజుల వరకు తెలంగాణలో ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

**EC ARRANGEMENTS:**

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు ఎన్నికల సంఘం పటిష్ట మైన ఏర్పాట్లు చేస్తోంది. 3 కోట్ల 32 లక్షల మంది ఓటర్ల కోసం 35 వేల 808 పోలింగ్ కేంద్రాలను సిద్దం చేస్తున్నారు. గత నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లు వేసిన కేంద్రాల్లోనే ఈసారి కూడా అక్కడ ఓట్లు వేయవచ్చని ఎన్నికల సంఘం పేర్కొంది. త్వరలోనే ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఈవిఎంలు కేటాయిస్తామని తెలిపింది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ పూర్తవుతుందని అయితే ఆ సమయాన్ని పెంచాలని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన

వినతులను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని పేర్కొంది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే 155 కంపెనీల సాయుధ బలగాలు రాష్ట్రానికి చేరుకోగా , మరో 50 కంపెనీలను కేటాయించాలని ఎన్నికల సంఘం కోరింది. లోక్ సభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేందుకు 2 లక్షల 80 వేల మంది ఉద్యోగులు నమోదు చేసుకున్నారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు 3 రోజుల పాటు అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది.

**DESK**

**HOME VOTING:**

రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్ సభ నియోజక వర్గాలలో వచ్చే నెల 2-3 తేదీలలో హోమ్ వోటింగ్ ప్రారంభిస్తున్నట్లు జాయింట్ CEO సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో ఈరోజు పోలింగు ఏర్పాట్లపై మాట్లాడుతూ... దాదాపు 25 వేల మంది హోమ్ వోటింగు కోసం ఫాం- D ద్వారా దరఖాస్తు చేసుకున్నారని , వీరిలో అర్హత ఉన్నవారిని హోమ్ ఓటింగు జాబితాలో చేర్చామని తెలిపారు. ఐదారు రోజుల పాటు హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

**ADD HOME VOTING:**

ఈ ఎన్నికలలో పోలింగ్ స్టేషన్ల వద్ద అదనపు సౌకర్యాలు కలిగిస్తున్నామని సంయుక్త ఎన్నికల ప్రధానాధికారి సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. పోలింగు ప్రాంగణాల వద్ద ఓటరు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పోలింగు కేంద్రాల వద్ద ముఖ్యమైన అధికారులు , సెక్టారు అధికారుల మొబైల్ ఫోను నంబర్లన్నీ ప్రదర్శిస్తారనీ జాయింటు CEO తెలియజేశారు. మరో వైపు వృద్ధులు , దివ్యాంగులు పోలింగు కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాను-పోను రవాణా సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్న జాయింటు CEO, ఈ సదుపాయం కోసం నేరుగా ARO కు తెలియజేయవచ్చనీ, లేదా పోలింగు రోజు వరకు సక్షం మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చనే కూడా తెలియజేశారు.

**MSL**

**CAMPAIGN:**

తెలంగాణలో లోక్సభ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహారణ రేపటితో ముగి యనుండగా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి . హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలకు ఎన్నికల పరిశీలన ఈ ఉదయం ముగిసింది . మొత్తం 168 నామినేషన్లు ఆమోదం పొందాయి . తెలంగాణలోని మొత్తం 17 లోక్సభ స్థానాలకు 625 నామినేషన్ లు దాఖలు అయ్యాయి . మెదక్ పార్లమెంటరీ స్థానానికి అత్యధికంగా 53 నామినేషన్లు దాఖలు కాగా అదిలాబాద్ స్థానానికి అతి తక్కువగా 13 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ , బిజెపి , బిఆర్ఎస్ పార్టీల సీనియర్ నాయకులు అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు . బస్సు యాత్రలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర రావు ఈ సాయంత్రం హనుమకొండ చౌరస్తాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు ఈ ఉదయం వేములవాడలో బూతు స్థాయి కార్యకర్తలతో సమావేశం అయ్యారు. మహబూబ్ నగర్ లో రేపు జరిగే బహిరంగ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొంటారు . అభ్యర్థులు ఓటర్ల మద్దతు కొరకు ర్యాలీలు రోడ్ షో లు వీధి సమావేశాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.

DESK/PTC

BJP-KISHAN REDDY:

బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు ఈ దశాబ్దంలోనే అతిపెద్ద అబద్ధమని బిజెపి సీనియర్ నాయకుడు , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. ఆయన ఈరోజు హైదరాబాదులో విలేకరులతో మాట్లాడుతూ ... బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా మాట్లాడిన వీడియోను మార్పులు చేర్పులు చేసి కాంగ్రెస్ నాయకులు సామాజిక మాధ్యమంలో ఉంచి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నాయకులను బిజెపి ప్రోత్సహిస్తుందని సమాజంలోని అణగారిన వర్గాలు వెనుకబడిన తరగతుల ప్రయోజనాల పరిరక్షణకు బిజెపి ముందు ఉండి కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మత ఆధారిత రిజర్వేషన్లు ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీ బీసీల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని చెప్పారు. కానీ బిజెపి మాత్రం బీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం కృషి చేస్తుందని తెలిపారు . శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను

నెరవేర్చలేని పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని అన్నారు. బిజెపి ఏది చెప్తుందో అదే చేసి తీరుతుందని ఈ విషయం ప్రజలందరికీ తెలుస ని అన్నారు.

MSL

**RSS:**

కొన్ని వర్గాలకు అందుతున్న రిజర్వేషన్లను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏనాడు వ్యతిరేకించలేదని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ... అవసరం ఉన్నంత వరకు ఆయా వర్గాలకు రిజర్వేషన్లను కొనసాగించాల్సిందేనని చెప్పారు. ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని జరుగుతున్న దుష్ప్రచారంలో ఎలాంటి నిజం లేదని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం వివిధ వర్గాలకు ఉన్న రిజర్వేషన్ కోటాకు ఆర్ఎస్ఎస్ ఎప్పుడు మద్దతుగా నిలిచిందని తెలిపారు.

**DESK**

**AMIT SHAH:**

సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మే 1వ తేదిన హైదరాబాద్ పాతబస్తీలో నిర్వహించే రోడ్ షో లో పాల్గొంటారు. బిజెపి అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఈ రోడ్ షో సాయంత్రం 5 గంటలకు గౌలీపురలో ప్రారంభమవుతుంది. హైదరాబాద్ పాతబస్తీలో బిజెపి అగ్రనేత పాల్గొంటున్న తొలి పర్యటన ఇదే కావడం విశేషం.

**DESK**

**PONNAM:**

గత పదేళ్ల కాలంలో బిజెపి ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు నిరూపిస్తే కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ పోటీ నుంచి వైదొలుగుతుందని కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కు సవాల్ చేశారు. కోహెడలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అవినీతి

ఆరోపణలపైనే బండి సంజయ్ ను పార్టీ అధ్యక్షుడిగా తొలగించారని మంత్రి ఆరోపించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

**PTC, KRM**

**HEATWAVES:**

తెలంగాణ వ్యాప్తంగా ఎండ తీవ్రత రెండు, మూడు రోజుల వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు వివిధ జిల్లాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రత దాటింది. సాయంత్రం వేళల్లో కొన్ని ప్రాంతాల్లో మెరుపులతో కూడిన గాలులతో పాటు ఒక మోస్తారు నుంచి సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రోజురోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో రాజన్న సిరిసిల్లాతో సహా వివిధ జిల్లాలు ఆరెంజ్ జోన్లోకి వెళ్లాయి. రద్దీగా ఉండే నగరాలు, పట్టణాలు ఎండ వల్ల నిర్మానుష్యంగా మారాయి. ఎండతీవ్రత కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చెరువులలో చేపలు చనిపోతున్నాయి. కూలీలు తమ పనులకు వెళ్లలేకపోతున్నారు. వీధి వ్యాపారులు మధ్యాహ్న సమయంలో వారి అమ్మకాలను కొనసాగించలేకపోతున్నారు.

DESK/PTC

**ఓటరు అవగాహన**

హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ అధికారులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, ఇతర సంబంధిత అధికారులు తమ తమ పరిధిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేలా మహిళా సంఘాల సభ్యులు ప్రజలచేత ప్రతిజ్ఞతుల చేయిస్తున్నారు. వీధి వ్యాపారుల వద్దకు, కూరగాయయ మార్కెట్లకు వెళ్ళి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు వేయవలసిన అవసరాన్ని, బాధ్యతను తెలియజేస్తున్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను కూడా ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నారు.

SDP

**JNTU:**

తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి, ఒకరికి బదులు వేరొకరు రాసే విధానాన్ని అడ్డుకోవడానికి JNTU హైదరాబాద్ ఫేసియల్ గుర్తింపు – ముఖ ఆధారిత గుర్తింపును ప్రవేశపెట్టనుంది. కాగా, ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు మే 7 నుంచి 11 వరకు జరుగుతాయి.

**DESK**

**<u>EC ARRANGEMENTS:</u>** The Election Commission is making elaborate arrangements for the loksabha elections in the state. As many as 35,808 polling stations are being set up for 3 crore 32 lakh voters. The Election commission has said that voters can cast their votes at the same centres where they cast their votes in the assembly elections held last November. The EVM's will be allotted through the process of randomization soon. Polling in the naxal affected areas will be completed by 4 pm. However, requests from political parties to extend the time have been sent to the election commission of India. While 155 companies of armed forces have already reached the state for peaceful conduct of election, the election commission has asked for another 50 companies to be allocated. As many as 2, 80,000 employees have registered for the use of postal ballots in the Loksabha election and election commission is planning to allow voters to vote through postal ballots for 3 days for this time. DESK---13

**<u>HOME VOTING</u>**: Joints CEO Sarfaraz Ahmed said home voting in 17 Loksabha constituencies across the state will begin 2-3 of next month. Speaking on the polling arrangements at AIR Hyderabad studios, he said that nearly 25,000 people have applied for home voting through Form-D. He also said that, home voting process will be conducted for 5-6 days. MSL----5

**<u>MEDAK</u>**: The BJP and Congress are racing ahead in the fight for Medak Loksabha seat, which will effectively put an end to the 20 year winning streak of the BRS. Medak district has been a stronghold of the family of BRS President Chandrashekar Rao for nearly 4 decades from the time he won the Siddipet Assembly seat in 1985. The Arrest of KCR daughter Kavitha in the Delhi liquor scam, corruption charges in Kaleshwaram lift irrigation scheme and many senior leaders joining other parties have collectively demoralized BRS workers in Medak Loksabha constituency. The BRS Presence appears to be confined to a few urban projects of Siddipet, Dubbak and Gajwel. DESK---9